www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
గురువారం 22, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 204 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily




## అమెరికాలో దారుణం



- భారత సంతతి వ్యాపారి హత్య
- తోటి భారతీయుడే హంతకుడు

పేజీ 8లో

## బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు



- స్కూలు బస్సు లక్ష్యంగా పేలుళ్లు
- నలుగురు చిన్నారుల మృత్యువాత

పేజీ 8లో

## ఉత్తమ్‌కు తప్పిన ప్రమాదం



వార్త 2లో

## ట్రంప్ ఒత్తిడికి
# తలొగ్గిన మోదీ

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతిలో సీఎం రేవంత్

8లో

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.







## కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

వివరాలు 2లో..

- కేసీఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ విమర్శలు



ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు.

## తుపాకులతో గర్జించిన
# ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్రనేత, పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలు చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి

2లో





## కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

- ఇంకెంతకాలం విచారణ
- నోటీసులు అందాక స్పందిస్తా..
- విచారణకు హాజరవుతా
- ఎంపి ఈటెల రాజేందర్

వివరాలు 2లో..

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
## సునీతకు షాక్

గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు



వార్త 2లో

# అమెరికాలో దారుణం

## భారత సంతతి వ్యాపారి హత్య

## తోటి భారతీయుడే హంతకుడు

**టెక్సాస్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాలో మరో భారత సంతతికి చెందిన వ్యక్తిని హత్య గురయ్యారు. టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో మరో భారతీయుడు అతన్ని బస్సులో హత్య చేశాడు. హెల్త్-టెక్ స్టార్టప్ కంపెనీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతికి ( చెందిన అక్షయ్ గుప్తా.. మే 14వ తేదీన ఓ బస్సులో ప్రయాణిస్తుండా.. వెనక కూర్చున్న మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి అతన్ని హతమార్చాడు. అధికారులు వెంటనే స్పందించి గుప్తాను ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయాడు.ఎలాంటి గొడవ జరగకపోయినా.. జరగకపోయినా.. కండేల్ దాడి చేసినట్లు సిసిటివి దృశ్యాల ద్వారా బయటపడింది. వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు అతనికపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అక్షయ్ గుప్తా తన మామలా కనిపించడం వల్లే అతనిని కత్తితో పొడిచానని కండేల్ చెప్పడం గమనార్హం. పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన అక్షయ్ ఇటీవల తన కొత్త ప్రాజెక్టు కోసం మైక్రోసాఫ్ సిఇవొ సత్యనాదెళ్లను కలిశారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు.

# బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

## స్కూలు బస్సు లక్ష్యంగా పేలుళ్లు

## నలుగురు చిన్నారుల మృత్యువాత

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. పాకిస్థాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభ మయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు. బలూచిస్తాన్ చాలా కాలంగా పాకిస్థాన్?కు అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. ఇక్కడి వేర్పాటువాద శక్తులు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాన్ని కోరుతున్నాయి. ఈ క్రమంలో అనేకసార్లు పాకిస్థాన్ సైన్యాన్ని, పలువురని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య భారీగా పెరగడం విశేషం. ఈ క్రమంలోనే బలూచిస్తాన్‌లో జరిగిన ఈ ఆత్మాహుతి దాడి పాకిస్థాన్ అంతర్గత భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతం బలోచ్ వేర్పాటువాదులకదలికలతో దద్దరిల్లిపోతోంది. ముఖ్యంగా బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేరుతో విప్లవకారులు పదే పదే పేలుళ్లు, కాల్పుల ద్వారా ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిల్లా అబ్దుల్లా నగరంలోని మార్కెట్ వద్ద కార్ బాంబ్ పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఒక్కటే కాదు, మార్చిలో జరిగిన ఘోర ఘటనలో, ఓ రైలు పై దాడి చేసి 33 మందిని, ప్రధానంగా సైనికులను హతమార్చింది.

# ఉత్తమ్‌కు తప్పిన ప్రమాదం

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖ సూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ బయలుదేరుతారని అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

## కేసీఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర

## ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం

## కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ విమర్శలు

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమిషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమిషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి.

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

## అగ్రనేత, పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం

## ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా

## వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం

## గణపతి తరవాత బాధ్యతలు చేపట్టిన నంబాల

## కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి

**బీజాపూర్, అక్షిత ప్రతినిధి :**

ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

## ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు

## నోటీసులు అందాక స్పందిస్తా..విచారణకు హాజరవుతా

## మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ..కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. నంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహరించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన కేసీఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

## గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

# హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగివున్న డిసిఎంను ఢీకొన్న కారు

## ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

**రంగారెడ్డి,**

హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను గడ్డ పార సహాయంతో పోలీసులు బయటకు తీశారు. మృతులు చంద్రసేనా రెడ్డి, త్రినాథ్ రెడ్డి, వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. వీరంతా కుంట్లూరు గ్రామానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు. మరోవైపు మృతుల బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి సైతం విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంతో కుంట్లూరులో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

## ఉరుములు,మెరుపులతో దంచికొట్టిన వాన

## లోతట్టు ప్రాంతాలు జలమయం..ట్రాఫిక్‌కు అంతరాయం

## తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# మత స్వేచ్ఛ భారత రాజ్యాంగం ద్వారా భారత పౌరుడికి ఉండే ఒక ప్రాథమిక హక్కు ... బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం ఆత్మకూర్ యస్ మండల కేంద్రం లోని పాతర్లపహాడ్ గ్రామం లోని బేతెస్థ ప్రార్థన మందిరం డబ్ల్యూ. యం. ఇ.చర్చ్ నందు ఆత్మకూర్ యస్ మండల అధ్యక్షులు రెవ. డా. గుంటూరు శాంతాయ్య, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ హక్కుల అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా రెవ. జాన్ బెన్ని లింగం ఏ. ఐ. సి. సి. జాతీయ అధ్యక్షులు, బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం మత స్వేచ్ఛ హక్కు అనేది ప్రతి ఒక్కరూతమమతాన్నిస్వేచ్ఛగాఅనుసరించడానికి, ఆచరించడానికి, ప్రచారం చేయడానికి హక్కు కల్పించే ప్రాథమిక హక్కు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 25-28ద్వారారక్షించబడుతుందనీ.మత స్వేచ్ఛ హక్కు యొక్కఅంశాలు మనస్సాక్షి స్వేచ్ఛ ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన మతాన్ని అనుసరించడానికి లేదా అనుసరించకపోవడానికి హక్కు కలిగి ఉంది మతాన్ని ప్రకటించే, ఆచరించే మరియు ప్రచారం చేసే హక్కుమతాలను



బహిరంగంగాప్రకటించడానికి,ఆచరించడానికి మరియు ప్రచారం చేయడానికి హక్కు ఉంది మత సంస్థలను నిర్వహించే హక్కుప్రతి మతం తన స్వంత మత సంస్థలను స్థాపించవచ్చు ననీ, నిర్వహించుకోవచ్చు ప్రభుత్వ జోక్యం లేకపోవటం మతం లేదా మతపరమైన నమ్మకాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేయకూడదు ప్రజా క్రమం,నైతికత మరియు ఆరోగ్యం ఈ హక్కులు ప్రజా క్రమం,నైతికత మరియు ఆరోగ్యానికి లోబడి ఉంటాయి వివక్ష లేకపోవుట మతం ఆధారంగా ఎవరూ వివక్షకు గురికాకూడదు మత స్వేచ్ఛ హక్కు యొక్క పరిమితులు కొన్ని సందర్భాల్లో మత స్వేచ్ఛ హక్కుకు పరిమితులు విధించబడవచ్చు ఉదాహరణకు, మతం పేరుతో ప్రజల హక్కులకు భంగం కలిగించకూడదు లేదా సామాజిక క్రమానికి విరుద్ధంగా వ్యవహరించకూడదు మత స్వేచ్ఛ హక్కు యొక్క ప్రాముఖ్యత సమాజంలో వైవిధ్యం మత స్వేచ్ఛ హక్కు ప్రజలందరూ తమకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను కల్పిస్తుందనీ,ఇది సమాజంలో వైవిధ్యం మరియు సహనం నెలకొల్పడానికి దోహదపడుతుందిప్రజాస్వామ్య విలువలు మత స్వేచ్ఛహక్కుప్రజాస్వామ్యానికి ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే ఇది ప్రజలకు వారి నమ్మకాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కును కల్పిస్తుంది.ప్రాథమిక హక్కు మత స్వేచ్ఛ హక్కు భారత రాజ్యాంగం ద్వారా రక్షించబడిన ప్రాథమిక హక్కు, అంటే ఇది ఒక పౌరుడికి ఉండే ఒక ప్రాథమిక హక్కు.ఈ కార్యక్రమంలో రెవ. డా. గడ్డం డేవిడ్ రాజు,కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా,హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. మీసా దేవసహాయం, హుజూర్నగర్ నియోజకవర్గ చైర్మన్ రెవ.తలకప్పాల దయాకర్,రెవ.ఏర్పులక్రిస్టోఫర్, రెవ. పంది మార్క్, ఈ. రాజేష్, యం సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోక్యూర్మెంట్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా,సత్య శారద





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని తిమ్మాపూర్ నక్కలపల్లి రోడ్డు లోని పద్మావతి ఇండస్ట్రీ మరియు మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లు లకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిఎంసివిల్ సప్లై అధికారి సంధ్యారాణి మిల్లర్ యజమాన్యం సంబంధిత పిపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నలభైసంవత్సరాల వయసులో భారతదేశపు అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి గా రాజీవ్ గాంధీ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడిగా నిలిచారు అని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. భారతదేశపు గొప్ప కుమారుడు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నివాళు లర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..“ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం,పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం,టెలికాం మరియు ఐటీ విప్లవం,కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు,శాంతి ఒప్పందాల కొనసాగింపు,మహిళా సాధికారత,సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.తన తల్లి మరియు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,బాష్పక యాదగిరి,మారేల శ్రీనివాస్,జహంగీర్,నగేష్ నాయక్,మహిళల అధ్యక్షులు,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,ఆయాజ్ ఖాన్,శేఖర్ ముదిరాజ్,నరేందర్ గౌడ్,సౌందర్య రాజన్,విజయ్ భాస్కర్ రెడ్డి, కూన సత్యం గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కావూరి ప్రసాద్, సురేష్ యాదవ్, చంద్ర శేఖర్ రెడ్డి,వినోద్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు వారి టీం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగూడూరు మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి..

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

## టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి



**అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి :-**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, చిత్తలూరు సోమన్న,బాలెంల విద్యాసాగర్, మందుల సోమన్న,చిప్పలపల్లి బాలు,బోడ యాదగిరి, డప్పు వెంకన్న, బాలెంల మహేందర్, మేకల పవన్,పూల పెల్లి రాజశేఖర్,రెడ్డి, జోగు మధు, బండి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## ఆరుట్లలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :అతిపిన్న వయసులో ప్రధాన మంత్రి అదిష్టించి రాజీవ్ గాంధీ దేశం భవిష్యత్తుకు సాంకేతికతను జోడించిన ఆధునిక భారత స్వాప్నికుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,పల్లాటి జయానంద్,ఎండి వాజీద్,గుడ్డిమల్లచంద్రయ్య, మార సురేష్,కందకట్ల జైపాల్ రెడ్డి,బూరుగు ఐలేష్, బుట్టి కృష్ణ,తలారి కృష్ణ, మార లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, ఆర్ల శ్రీకాంత్ భాస్కర్, రైనా పాండాల శ్రీనివాస్, రావుల నాగరాజు, కావలి దర్శన్, జనార్దన్, శ్రీను,అమంచ కృష్ణ, జంగయ్య, బీరుమల్లేష్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన చిక్కుడు సత్తయ్య కి ప్రభుత్వం నుంచి మంజూర్కైన 60000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి. సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలికి, వారి కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ శ్రీధర్, పాశం స్వామి, చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి లో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

బుధవారం కొమరవెల్లి మండలంలోని స్థానిక ఎస్ఐ రాజు గౌడ్ తన సిబ్బందితో కలిసి డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం కొమురవెల్లి ఆటో స్టాండ్ వద్ద నిర్వహించడం జరిగింది. ఎస్ ఐ రాజు మాట్లాడుతూ ఇందులో భాగంగా గంజాయికి వ్యతిరేకంగా అందరూ కృషి చేయాలనిఅన్నారు. కొమురవెల్లి మండలం మరియు సిద్దిపేట జిల్లాను గంజాయి మరియు డ్రగ్స్ రహిత మండలంగా మరియు జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఎవరైనా గంజాయి కొనేవారు,అమ్మేవారు,తాగే వారు ఉన్న సమాచారం అందిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దీనికి ప్రజల తోడ్పాటు సహకారం అవసరమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కొమురవెల్లి గ్రామ ప్రజలు ఆటో డ్రైవర్లు, ఉన్నారు.

# లక్ష్మీ దీప్తికి గణితంలో పీ.హెచ్.డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నళ్లలో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ నిర్వహించిన మొదటి ఆల్ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పట్టణ మంచినీటి వ్యాపారీకరణకే ‘అమృత్’ పథకం

## సంపాదకీయం...

మంచినీరు, మురుగునీటి సదుపాయం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ‘అమృత్’ పథకాన్ని, దాని విషమ షరతులను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10,251 కోట్ల విలువగల 281 మంచినీరు, మురుగునీటి శుద్ధి పనులను కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (చామ్) పద్ధతిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చింది. ఈ మొత్తం నిధుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2470 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2490 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.590 కోట్లుగా తేల్చారు. మిగిలిన రూ.4701 కోట్ల నిధులు బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ద్వారా సమీకరిస్తారు. రాష్ట్రంలో మొత్తం 33 పట్టణాలు, నగరాలు అమృత్ పథకాలలో ఉన్నాయి. ఇందులో మిలియన్ ప్లస్ నగరాలుగా విశాఖపట్నం, విజయవాడలు ఉన్నాయి. అమరావతిని కూడా ఈ పథకంలో చేర్చారు. ఈ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 1056 కోట్లు మాత్రమే ఈ పథకం కింద ఆంధ్ర రాష్ట్రానికి నిధులు ఇచ్చింది. గత వైసిపి ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. అందువల్ల అమృత్ నిధులు కోల్పోకుండా కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం గొప్పగా చెపుతున్నది.



రాష్ట్ర ప్రభుత్వం అమృత్ కింద చేపడుతున్న 281 నీటి ప్రాజెక్టులకు ఎక్కువ భాగం కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యంతో (ప్రాజెక్టులు చేపట్టటం) కింద సమీకరించడానికి పూనుకున్నది. ఈ మోడల్‌లో నిధులు సమీకరించడంతోపాటు పెద్ద ప్రాజెక్టుల మంచినీరు, మురుగునీటి పారుదల నిర్మాణం, నిర్వహణను కూడా ప్రైవేట్ వారికి అప్పజెప్పనున్నారు. ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్రంలో మంచినీటి నిర్వహణలో ఈ పద్ధతి అమలులోకి రాలేదు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ (అటల్ పునరుద్ధరణ మరియు పట్టణాల రూపాంతరీకరణ మిషన్) పథకాన్ని దేశవ్యాప్తంగా 500 నగరాల్లో అమలు చేయడానికి జూన్ 2015న ప్రారంభించారు. 2015-20 మధ్య ఐదేళ్ల కాలంలో రూ.50 వేల కోట్ల నిధులతో ప్రతిపాదించారు. ఆ తరువాత అమృత్2 పేర అక్టోబర్ 2021 నుండి 2026 వరకు రెండో దశగా కొనసాగిస్తున్నారు. ఈ ఐదేళ్లలో రూ.2,77,000 కోట్ల నిధులు ఖర్చు చేయాలని ఇందులో రూ.76760 కోట్లు కేంద్ర ప్రభుత్వ వాటాగా%ా%మిగిలింది రాష్ట్రాలు, స్థానిక సంస్థలు భరించాలి.మంచినీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, వరద నీటి ప్రవాహ కాలువలు, రవాణా, ఉద్యాన వనాలు వంటివి ఈ పథకంలో ఉన్నాయి. ఈ పథకంలోని నిధులన్నీ సంస్కరణలతో ముడిపెట్టి ఇచ్చేవే. తప్పనిసరిగా పట్టణ రంగంలో 11 రకాల సంస్కరణలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం పౌరసేవల బాధ్యత నుండి క్రమేణా వైదొలగి ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయాలి. అలాగే చేపడుతున్న పనుల్లో కనీసం 10 శాతం ప్రాజెక్టులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)లో చేపట్టాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు వాటాలు మినహా మిగిలిన 50 శాతం బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుండి నిధులు సేకరించాలని నిబంధనలు విధించింది. ఒకవేళ మొత్తం నీటి ప్రాజెక్ట్‌ను ప్రైవేట్ వారికి ఇస్తే ప్రాజెక్ట్ వ్యయంలో 40 శాతం కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల వయబులిటీ గ్యాప్ నిధి కింద వడ్డీ లేని రుణాన్ని రాష్ట్రానికి ఇస్తుంది. ఒకవేళ చిన్న నగరాలు, పట్టణాల్లో స్థానిక సంస్థలే మౌలిక సదుపాయాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులను వినియోగదారుల నుండి పూర్తిగా రాబట్టాలి. ఉదాహరణకు మంచినీటి సరఫరాలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులు అంటే నీటి సరఫరా శాఖలోని ఉద్యోగుల జీతభత్యాలు, నీటి సరఫరాకి అయ్యే విద్యుత్, పంపుసెట్లు, మోటార్ రిపేర్లు, పైపులైన్ల నిర్వహణ, పాత వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటయ్యే ఖర్చుతో పాటు నీటి ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకొచ్చిన అప్పులపై వడ్డీలు మొదలగు వాటిని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద లెక్కించాల్సి ఉంటుంది. వీటికి సమానంగా నీటి చార్జీలు నిర్ణయించాలి. పేదలకు, మురికివాడల్లోని పౌరులకు ఉచితంగా మంచినీరు సరఫరా చేయకూడదు. అయితే ఇప్పటివరకు ఈ పథకంలో రూ.83,357 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రజలమీద వివిధ రకాల భారాలు మోపాల్సి రావడంతో, కొన్ని ప్రాజెక్టులు ప్రైవేట్ సంస్థలకు కట్టబెటాల్సి రావడంతో కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమలు నత్తనడకన సాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు సంస్కరణలు అమలు చేయకుండా సొంత నిధుల ద్వారానే కేంద్ర నిధులు పరిమిత స్థాయిలో పొందుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమృత్ పథకం షరతులను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు పూనుకుంది. ఈ పథకం ప్రారంభంలోనే అనగా 2015 లోనే చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే అమృత్ పథకాన్ని అమలు చేసేందుకు కేంద్రంతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి చార్జీలు పెంచుతూ 2018లో జీవో నెంబర్ 159ని విడుదల చేశారు. నెలవారీ నీటి చార్జీలే కాకుండా కొళాయి కనెక్షన్ డొనేషన్లు కూడా భారీగా పెంచింది. మురుగునీటి కనెక్షన్లపై చార్జీలు విధించారు. అలాగే రాష్ట్ర నూతన నీటి చార్జీల విధాన పత్రాన్ని విడుదల చేసింది. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం, 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ జీవోను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ జీవో అమలుకు పూనుకోలేదు.ఇప్పుడు తిరిగి ఆ జీవో అమలు లేదా అలాంటి మరో కొత్త జీవో విడుదల చేయనున్నారు. ఎందుకంటే ‘అమృత్’ నిధులు పొందాలంటే నీటి చార్జీలు పెంచటం, కనీసం మంచి నీటి నిర్వహణకయ్యే ఖర్చును పూర్తిగా వినియోగదారుల నుండి రాబట్టడం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. ఇప్పటి వరకు మంచి నీటి చార్జీలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ సంస్థల్లో ఒకే విధంగా లేవు. మున్సిపల్, నగరపాలక సంస్థలు నీటి కనెక్షన్ డిపాజిట్ల రేట్లు నిర్ణయించుకుంటున్నాయి.

## ముందస్తు అక్రమ అరెస్ట్ లు సిగ్గుచేటు

**- బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా**




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఎంఐఎం నాయకులు హాసద్ఉద్దీన్ ఓవైసి వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలని సంగటితం చేయడానికి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్నారు. ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో బిజెపి నాయకులని, బుధవారం సాయంత్రం నాంపల్లి పోలీస్ వారు ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయినా వారిలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,మండల ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్, పొలగోని నాగరాజు తదితరులు వున్నారు.

## దేశానికి ఆదర్శం రాజీవ్ గాంధీ....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు... మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య... బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి... సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్... బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, బాలింతలకు...బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. విప్లవాత్మకమైన కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తన కుటుంబ నేపద్యమే... భారతదేశానికి ఆదర్శమని అన్నారు. వారి కుటుంబం నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ కూడా భారత దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకువచ్చిన మహనీయుల కుటుంబమని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి లునల్లగోనిపుష్పబాలకిషన్ , ఎండి మసూద్ ,మాజీ సర్పంచులు గిద్దల రమేష్, పిన్నింటి బాపురెడ్డి ,జిల్లా ఓ బి సి వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, బచ్చన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు గంధ మల్ల క్రిష్టయ్య సీనియర్ నాయకులు దిడ్డిగ రమేష్ .అమృత రెడ్డి. గుర్రపు బాలరాజు. పంది పల్లి నర్సిరెడ్డి, గార్లపాటి మహిపాల్ రెడ్డి, సద్ది నర్సిరెడ్డి, కళ్లెం రమేష్, కో క్కలకొండ బాబు, పెద్దటి శ్రీనివాస్, బొమ్మెన రాజయ్య, తమ్ముడి మహేందర్, ఎర్రోళ్ల రాజు, సందేల రాము, కంటెం కరుణాకర్, మచ్చ సుధాకర్, ఆరే మోహన్ ,ఎండి జహంగీర్, అందే సంజయ్, కొయ్యడ పాల్గొన్నారు.





# వచ్చే ఏడాది కల్లా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో నీటి



పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేయుచున్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొనవలసి ఉండగా వాతావరణం అనుకూలించకపోవడంతో వర్షం అధికంగా రావటం వలన అంజనీ చెట్టి నాడు సిమెంట్ ఆడిటోరియంలో ముక్తాల బ్రాంచ్ కెనాల్, నక్కగూడెం, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కృష్ణా జలాల పంపకంపై బ్రిజేస్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దక్షిణ తెలంగాణ ఎడారి ప్రాంతంగా మార్చా రన్నారు. తెలంగాణ ప్రాంతానికి 70% కోట సాధించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నక్కగూడెం లిఫ్ట్ పునరుద్ధరణకు 37.70 కోట్ల రూపాయలతో 3200 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ముత్యాల కెనాల్-ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా హుజూర్నగర్



,సింగారం ,మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల రైతులకు 53 వేల ఎకరాలకు నీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ 1450 కోట్లు రూపాయలు ఖర్చుతో 2026 ఆగస్టు నాటికి పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని మంత్రి ఆదేశించడం జరిగింది. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కి 394 కోట్లు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ మూడు పథకాలు వలన 71,000 ఎకరాలు సాగునీరు అందుతుందని తెలియజేశారు. కొంతమంది రైతులు భూముల విషయంలో పరిహారం, భూమి ఇవ్వకుండా ఉన్న రైతులతో చర్చించి త్వరలోనే వారి సమస్యను పరిష్కరించి రైతులకు తగు న్యాయం చేయాలని కలెక్టర్ ని ఆదేశించగా జూన్ చివరి కల్లా రైతులకు న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, ఎస్ఈ శివధర్మ తేజ, డి ఈ చారి, హరి కిషోర్, చింతలపాలెం తాసిల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాడు అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ రెడ్డి , బోధ లక్ష్మి చక్రారెడ్డి, వేముల రంగాచారి, సిపిఐ నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఐపీఎల్ నా జీవితాన్ని మార్చేసింది..

## చాలా విషయాలు నేర్చుకున్నా..!

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్.. కుర్రాళ్ల పాలిట అక్షయపాత్ర లాంటిది. దేశవాళీలో ఇరగదీసిన యంగ్‌స్టర్స్‌పై కాసుల వర్షం కురిపించే ఈ లీగ్.. ఎందరో యువ క్రికెటర్ల జీవితాలను మార్చేసింది. వీళ్లలో వర్ధమాన తారలుగా భారత జట్టు తలుపుతట్టిన వాళ్లూ ఉన్నారు. 18వ సీజన్‌లో ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న విప్రజ్ నిగమ్ ( కూడా ఐపీఎల్ స్టార్ అనిపించుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న 20 ఏళ్ల లెగ్ స్పిన్నర్ ఐపీఎల్ తన జీవితాన్ని ఎంతో మార్చేసిందని చెబుతున్నాడు.'ఐపీఎల్‌తో నా జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. సీనియర్లు, అంతర్జాతీయ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం వల్ల చాలా విషయాలు నేర్చుకున్నా. వాళ్లను గమనిస్తూ ఒత్తిడిని జయించడం అలవర్చుకున్నాను. చెప్పాలంటే ఇవన్నీ నాకు కొత్త అనుభవాలే. మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ నన్ను తీసుకున్నాక ఐపీఎల్ సన్నద్ధత గురించి మా కోచ్‌లతో మాట్లాడాను. నేను ఆల్‌రౌండర్‌గా రాణిస్తానని వాళ్లు నమ్మకంగా చెప్పారు. దేశవాళీలో నా బ్యాటింగ్ చూసి వాళ్లు ఆ మాట అనడంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. రెండు మూడు ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశముంటుంది.






# ఇంగ్లండ్‌కు పెద్ద షాక్.. విండీస్ పర్యటనకు ప్రధాన పేసర్ దూరం..!

**అక్షిత ప్రతినిధి :**

మరో వారంలో ఇంగ్లండ్ జట్టు వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. హ్యారీ బ్రూస్ సారథ్యంలో అక్కడ వన్డే, టీ20 వన్డే సిరీస్ ఆడనుంది. ఇప్పటికే స్క్వాడ్‌ను ప్రకటించేశారు కూడా. అయితే.. విండీస్ పర్యటనకు ముందే ఇంగ్లండ్‌కు పెద్ద షాక్. ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. కుడి చేతి బొటన వేలికి గాయం కారణంగా ఆర్చర్ విశ్రాంతి తీసుకోనున్నాడని బుధవారం ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది అయితే.. ఈ స్పీడ్‌స్టర్ స్థానంలో మరొకరిని ఈసీబీ ఇంకా ఎంపిక చేయలేదు. త్వరలోనే ఆర్చర్ బదులు స్క్వాడ్‌లోకి వచ్చే పేసర్ ఎవరో తెలియనుంది. 2109 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ హీరోగా పేరొందిన ఆర్చర్ తిరిగి 2022 నవంబర్‌లో వన్డేల్లో పునరాగమనం చేశాడు. ఆ తర్వాత రెండు మ్యాచ్‌లకే గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న అతడు.. చివరిసారిగా 2023 సెప్టెంబర్‌లో ఐర్లాండ్‌పై ఆడాడు. వెస్టిండీస్ సిరీస్‌తో మళ్లీ వన్డే అవకాశం రాగా.. గాయంతో దూరం కావాల్సి వచ్చింది.




# మసకబారిన మౌలికం.. పడకేసిన కీలక రంగాలు

## 8 నెలల కనిష్ఠానికి వృద్ధిరేటు ఏప్రిల్‌లో 0.5 శాతానికి పరిమితం క్షీణించిన క్రూడ్, రిఫైనరీ, ఎరువుల ఉత్పత్తి

దేశంలో పారిశ్రామిక ప్రగతికి కొలమానంగా, ఆర్థికాభివృద్ధికి ప్రామాణికంగా పిలిచేకీలక రంగాలను నిస్తేజం ఆవరించింది. ముడి చమురు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువుల తయారీలో నీరసం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది మరి. దేశ, విదేశీ పరిణామాలు మౌలిక రంగాన్ని ప్రభావితం చేస్తున్నాయి. గత నెల ఏప్రిల్‌లో 8 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 8 కీలక రంగాల్లో వృద్ధిరేటు కేవలం 0.5 శాతానికే పరిమితమైంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తిగా భావిస్తున్న భారత్‌లో ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనే చెప్పవచ్చు.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మౌలిక రంగాల్లో వృద్ధిరేటు గాడి తప్పింది. 8 కీలక రంగాల్లో ఉత్పాదకత దారుణంగా పడిపోయింది. గత నెల ఏప్రిల్‌లో బొగ్గు, ముడి చమురు, రిఫైనరీ ఉత్పత్తులు, సహజ వాయువు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ఎరువుల రంగాల్లో వృద్ధి 8 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 0.5 శాతానికే పరిమితమైంది. ప్రధానంగా ముడి చమురు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువుల తయారీ నిరాశాజనకంగా నడిచినట్టు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి.

### 4.1–6.4 మేరకు

గత ఏడాది ఏప్రిల్‌లో కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 6.9 శాతంగా ఉన్నది. దీంతో ఈసారి 6.4 శాతం మేర పడిపోయినట్టు తెలుస్తున్నది. అలాగే అంతకుముందు నెల మార్చిలో 4.6 శాతంగా ఈ వృద్ధిరేటు నమోదైంది. కానీ ఏప్రిల్‌లో 0.5 శాతమే కావడంతో కేవలం నెల రోజుల్లో ఉత్పాదకత రేటు 4.1 శాతం వరకు పతనమైనట్టు తేలింది. ముడి చమురు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువుల తయారీ వృద్ధి.. గతంతో పోల్చితే మైనస్‌లో ఉన్నది. నిరుడు ఆగస్టులో ఈ రంగాల ఉత్పాదకత రేటు మైనస్ 1.5 శాతంగా నమోదైంది. మళ్లీ ఇప్పుడే ఆ స్థాయి దరిదాపుల్లో సదరు రంగాల్లో వృద్ధిరేటు కనిపించిందని విశ్లేషకులు చెప్తున్నారు.

### ఐఐపీపై ప్రభావం

మౌలిక రంగాల్లో చోటుచేసుకున్న నిస్తేజం.. దేశ పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ)ని ప్రభావితం చేయవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్‌లో 8 కీలక రంగాల పనితీరు పెద్ద ఎత్తున పతనమైనట్టు చెప్పారు. ఈ క్రమంలోనే ఏప్రిల్‌లో ఐఐపీ గణాంకాలు దాదాపు 1 శాతం మేర పడిపోవచ్చని అంచనా వేశారు. ఐఐపీలో ఈ 8 కీలక రంగా ల వాటానే 40.27 శాతంగా ఉన్నది మరి. ఇదిలావుంటే ఈసారి బొగ్గు, సహజ వాయువు, ఉక్కు, విద్యుత్తు రంగాల ఉత్పాదకత వృద్ధిరేటు కూడా తగ్గుముఖం పట్టింది. వరుసగా ఇవి 3.5 శాతం, 0.4 శాతం, 3 శాతం, 1 శాతం చొప్పున ఉన్నాయి. అయితే సిమెంట్ ఉత్పత్తి 6.7 శాతానికి పెరిగింది. నిరుడు ఇదే ఏప్రిల్‌లో 0.2 శాతంగానే ఉన్నది. మొత్తానికి క్రూడ్, రిఫైనరీ ప్రొడక్ట్స్, ఫర్టిలైజర్ తయారీ పడిపోవడంతో మౌలిక రంగంలోని మిగతా రంగాల ప్రగతి కూడా మసకబారినైట్టెంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## దిగొస్తున్న పుత్తడి రూ.490 తగ్గిన తులం ధర

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అధిక ధరల కారణంగా దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో అతివిలువైన లోహాల ధరలు దిగొస్తున్నాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల పుత్తడి ధర రూ.97 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్లో తులం ధర రూ.490 తగ్గి రూ.96,540గా నమోదైంది. అంతకుముందు ఇది రూ.97,030గా ఉన్న ట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా అంతే స్థాయిలో తగ్గి రూ.96,130గా నమోదైంది. ప్రతీకార సుంకాల విధింపుపై అమెరికా–చైనా దేశాల మధ్య జరుగుతున్న చర్చలు కొలిక్కిరానుండటం, రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం సీజ్‌ఫైర్‌కు అంగీకరించే అవకాశాలుండటం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. బంగారంతోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి. కిలో వెండి రూ.1,000 తగ్గి రూ. 97,500కి దిగొచ్చింది. మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,233.68 డాలర్ల వద్ద ఉన్నది.



# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... రెండు రోజులు భారీ వర్షాలు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... చెరువులు కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని... వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండరాదన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని... ఏమైన ఇబ్బందులు ఎదురయ్యాయని తమ దృష్టి కి వస్తే వెంటనే స్పందించాలన్నారు. ధాన్యం కుప్పలు తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.బుధవారం, జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు.యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహరీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, డీఆర్డీఏ వసంత, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా యూసుఫ్

**మిర్యాలగూడ మే 21 అక్షిత ప్రతినిధి :**



నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె.శ్రీదేవి ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికలు – 2025కు సిద్ధమయ్యేందుకు రాష్ట్రంలోని 30 మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన, గ్రామాల విలీనం ప్రక్రియను చేపట్టేందుకు స్పెషల్ ఆఫీసర్ లను నియమించారు. స్పెషల్ ఆఫీసర్లుగా కొన్ని మున్సిపాలిటీలకు వేరే మున్సిపాలిటీల కమిషనర్లు, జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, మెప్మా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. నియమింపబడ్డ స్పెషల్ ఆఫీసర్లు వెంటనే వార్డుల పునర్విభజన ప్రాథమిక సమాచారం సేకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. జనవరి 30, 2021లో శాఖ జారీ చేసిన జిఓ ప్రకారం కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో హాలియా మున్సిపాలిటీ ఉండటం ప్రత్యేకం.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో ఐదుగురికి మూడేళ్లు జైలుశిక్ష

## మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ఆత్మహత్యకు ప్రేరేపించి వ్యక్తి మరణానికి కారణమైన ఐదుగురికి మూడేళ్ల జైలు శిక్ష,తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ మిర్యాలగూడ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ బుధవారం తీర్పునిచ్చిందని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి కుంచెం లింగయ్య అదే గ్రామానికి చెందిన గంటెకంపు సైదులు వద్ద 2006 లో 4 ఎక రాల 10 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు.కొనుగోలు చేసిన అట్టి భూమిని మృతుని భార్య అయిన కుంచెం సైదమ్మ పేరు మీద బాండ్ పేపర్ పైన అగ్రిమెంట్ చేయించాడు. కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేయబడ లేదు.అయితే గత కొంత కాలం నుండి గంటెకంపు సైదులు, అతని కుమారులు అయిన గంటెకంపు జానయ్య, గంటె కంపు జనార్ధన్, గంటెకంపు జగదీశ్, తో పాటు భార్య గంటెకంపు మల్లమ్మ, వీరు ఐదుగురు గంటెకంపు సైదులు కొనుగోలు చేసిన భూమిని దున్నుతూ ఇబ్బందులు పెడుతున్నారు. ఇదేంటి అని అడిగితే అతని మీద ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టుతామని బెదిరించేవారు. ఈక్రమంలో 2017 లో వీరి మానసిక వేధింపులు భరించలేక పత్తి చేనులో పిచికారీ చేసే మందు తాగిమృతి చెందడం జరిగింది. మృతుని భార్య కుంచెం సైదమ్మ పిర్యాదు మేరకు అప్పుటి ఎస్ఐ సురేష్ గౌడ్ కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. విచారణ చేపట్టిన మిర్యాల గూడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి నిందితులు ఐదుగురిపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి 3 ఏళ్ల జైలుశిక్ష తో పాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు జరిమా విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రాసీక్యూషన్ తరపున ఎస్. కృష్ణవేణి వాదనలు వినిపించగా ఈ కేసు లో సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టి ప్రాసీక్యూషన్ కి సహకరించిన కోర్ట్ కానిస్టేబుల్ డి. కిరణ్ కుమార్ ను మిర్యాలగూడ డీఎస్పి రాజశేఖర రాజు,రూరల్ సిఐ పిఎన్ డి ప్రసాద్ లతో పాటు ఎస్ఐ కృష్ణయ్య అభినందించారు.

# రైతుల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కు పరికరాలు అందించాలి

## వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

రైతులు ఏర్పాటు చేసుకున్న బోరు బావులకు విద్యుత్ అందించేందుకు డీడీ లు చెల్లించగా విద్యుత్ శాఖ ట్రాన్స్ ఫార్మర్ల ను మంజూరు చేసి కాంట్రాక్టర్లకు అప్పజెప్పి చేతులు దూలుపుకుంటున్నారని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు మంజూరు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అమర్చేందుకు అవసరమైన పరికరాలు అందించక పోవడంతో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం లో తీవ్ర జాప్యం జరుగు తుందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ లు మంజూరు అయినప్పటికీ నేటికీ బిగించడం లేదని సంబంధిత విద్యుత్ ఏఈ ని సంప్రదించగా కాంట్రాక్టర్ల కు అప్పగించడం జరిగిందని విద్యుత్ కాంట్రాక్టర్ ను కలిసి పనులు చేయించుకోమ్మని అధికారులు అంటున్నారన్నారు. రైతులు కాంట్రాక్టర్ ని సంప్రదించగా మంజూరు పత్రము తప్ప విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ బిగించేందుకు అవసర మైన విద్యుత్ స్తంభాలు,తీగలు సంబంధిత మెటీరియల్ రాలేదని ఎలాబిగించాలనిఅంటున్నారన్నారు. ఒకవైపు వర్షాలు మొదలు కాగా అధికారులు, కాంట్రాక్టర్ ఒకరిమీద మరొకరు నేపాన్ని మోపి తప్పించికుం టూ కాలంఎల్లదీస్తున్నారు తప్ప ట్రాన్స్ ఫార్మర్ల ను బిగించడం లేదనీ రైతులు ఆందోళన చెందుతున్నార న్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు కు అవసరమైన సామాగ్రి ని అందజేసి సత్వరమే పనులను పూర్తి చేసి రైతుల బోరుబావులకు విద్యుత్ సరఫరా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వడ్డెగాని సైదులు గౌడ్, జడ సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి మండలం ఊహించనంత అభివృద్ధి చేశా

## మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి అభివృద్ధి కి 2 కోట్ల రూపాయలు మంజూరు.

## ఎత్తి పోతల పథకం నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి.

## బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని ప్రారంభించిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

మఠంపల్లి మండలంను ఎవరు ఊహించనంతగా అభివృద్ధి చేసానని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ కి నేనే శంఖుస్థాపన చేసి నేనే ప్రారంభించటం ఇంత త్వరగా పూర్తి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన విద్యుత్ సేవలు అందించటం చాలా సంతోషం గా ఉందని తెలిపారు.మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి అభివృద్ధి కి, భక్తులకి మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకి 2 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.మట్టంపల్లి మండలంలో 50 కోట్లతో మట్టపల్లి బ్రిడ్జి, 80 కోట్లతో హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు డబుల్ రోడ్, 3 కోట్లతో బక్కమంతులగూడెం నుండి అల్లిపురం వరకు రోడ్ , 10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు రోడ్, 4 కోట్లతో చౌటపల్లి నుండి అలిపురం రోడ్, 28 కోట్లతో అలింగాపురం నుండి అమరవరం వరకు రోడ్లు నిర్మించానని ఇలా ప్రజలకి మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు కి నిరంతరం కృషి చేస్తున్నాని తెలిపారు.ఎత్తిపోతల పథకం నిర్వహణలో రైతులు భాద్యతగా భాగస్వాములు కావాలని తెలిపారు. ఎత్తి పోతల పథకం వద్ద ట్రాన్స్ ఫార్మర్ లు,కాపర్ వైర్లు దొంగలించటం జరుగుతుందని లబ్ధిదారులు భాధ్యతగా తీసుకొవాలని సూచించారు.ఎత్తి పోతల పథకాలకి ఎమైనా మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియపర్చి చేపించాలని సూచించారు.చెన్నాయిపాలెం సబ్ స్టేషన్ ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అలాగే మట్టపల్లి సబ్ స్టేషన్ ని వేరే ప్రదేశం కి మార్చుటకి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసులు, ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ , మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణా సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సక్రు నాయక్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ టైం వచ్చేసింది

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్టందుకుంది నిధి అగర్వాల్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. ఈ బ్యూటీ ప్రస్తుతం రెండు భారీ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటిస్తుందని తెలిసిందే. వీటిలో ఒకటి పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహరవీరమల్లు కాగా.. మరోవైపు ప్రభాస్ టైటిల్ రోల్ పోషిస్తున్న రాజాసాబ్.ముందుగా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారం ఈ సినిమాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇక ఈ రెండు ప్రాజెక్టులపై పూర్తి ఆశలు పెట్టుకున్న నిధి అగర్వాల్‌కు వరుస వాయిదాలు నిరాశనే మిగులుస్తూ వస్తున్నాయి. హరిహరవీరమల్లు రీషెడ్యూల్ చేయడంతో నిధి అగర్వాల్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైం రానే వచ్చింది. ఫైనల్‌గా నిధి అగర్వాల్ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టేసింది.మే 21న కొత్త పాట లాంచ్‌తో ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. నిధి అగర్వాల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉండి ప్రమోషన్స్‌పైనే ఫోకస్ పెట్టినట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. హరిహరవీమల్లు నాలుగేళ్లుగా సెట్స్‌పై కొనసాగుతుండగా.. నిధి తన కెరీర్‌లో అగ్రభాగం ఈ ప్రాజెక్టుకే కేటాయించింది. మొత్తానికి ఇన్నాళ్ల తర్వాత తమ అభిమాన నటి నిధి అగర్వాల్ మళ్లీ ప్రేక్షకులతో ఇంటరాక్ట్ అవుతుండటంతో అభిమానులు, ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు.



# ముంబైలో హరిహర వీరమల్లు భారీ ఈవెంట్.. పవన్‌తో పాటు సందడి చేయనున్న బాలీవుడ్ హీరో

పవన్ కళ్యాణ్ నటిస్తున్న సినిమాలపై అభిమానుల్లో ఎంత క్రేజ్ ఉంటుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా అంటే ఫ్యాన్స్ హంగామా మాములుగా ఉండదు. హరిహర వీరమల్లు చిత్రం ఎప్పుడో విడుదల కావల్సి ఉండగా, పవన్ పొలిటికల్ లైఫ్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. వాయిదా విషయంలో ఇప్పటికే సరికొత్త రికార్డ్ కూడా క్రియేట్ చేశారు పవన్. అయితే జూన్ 12న చిత్రాన్ని తప్పనిసరిగా విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు మేకర్స్ . ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్ వీలైనంత ఎక్కువగా చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. పాన్ ఇండియా సినిమా కాబట్టి నార్త్‌లో కూడా మూవీని గట్టిగానే ప్రమోట్ చేయాలని అనుకుంటున్నారట.




# మోదీ నెక్లెస్‌తో కేన్స్‌లో సందడి చేసిన బాలీవుడ్ భామ..

కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో అందాల ముద్దుగుమ్మలు వెరైటీ డ్రెస్సులలో కనిపిస్తూ తెగ సందడి చేస్తున్నారు. డిఫరెంట్ కాస్ట్యూమ్స్ ధరించి అందరి దృష్టిపై తమపై ఉండేలా చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ కి చెందిన నటి రుచి గుజ్జర్ మోదీ నెక్లెస్ ధరించి అందరి దృష్టి తనపై పడేలా చేసింది. కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైన అందరికి స్పెషల్ డిన్నర్ ఏర్పాటు చేయగా, ఆ కార్యక్రమానికి రుచి గజ్జర్ లెహంగా వేసుకొని మెడలో మోదీ నెక్లెస్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. తన నెక్లెస్ కి బీజేపీ గుర్తు అయిన కమలం పువ్వులో మోదీ ఫొటోలు ఉన్న లాకెట్స్ తగించుకొని రుచి గజ్జర్ రావడం చర్చనీయాంశం అయింది. రుచి వేసుకొచ్చిన ఈ లెహంగా, నెక్లెస్‌లని రూప శర్మ డిజైన్ చేసినట్టు సమాచారం. ఈ మోదీ నెక్లెస్ గురించి రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. ఈ డ్రెస్ మా రాజస్థానీ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వేసుకున్నాను. ఇక నెక్లెస్ విషయానికి వస్తే ఇది కేవలం జ్యువెలరీ కాదు. ధైర్యం, ముందు చూపు, భారత్ ప్రపంచ వేదికలపై ముందుకు వెళు తుందని గుర్తు. కేన్స్‌లో ఇలా వేసుకోవడం నా ప్రధాన మంత్రికి గౌరవం ఇవ్వడం కోసం. ఆయన నేతృత్వంలో ఇండియా కొత్త తీరాలకి వెళుతుంది అని పేర్కొంది. ఏది ఏమైన రుచి గజ్జర్ ఒక్క మోదీ నెక్లెస్‌తో కేన్స్‌లో ప్రకంపనలు పుట్టించింది అని చెప్పాలి. కేన్స్ ఫిలిం ఫెస్టివల్ అంటే ఫ్యాషన్ కి అడ్డా. అక్కడికి వచ్చే వాళ్లంతా కొత్త రకం డ్రెస్సులతో అలరిస్తారు. ఇక్కడ పలు సినిమాలు స్క్రీనింగ్ కూడా జరుపుకుంటాయి.

# ముంబైలో కమల్‌హాసన్, శింబు థగ్‌లైఫ్ టీం.. ట్రెండింగ్‌లో స్టిల్స్

ఉలగనాయగన్ కమల్‌హాసన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం థగ్ లైఫ్ లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. యాక్షన్ డ్రామా ఎలిమెంట్స్, ఇంటెన్స్ ఎమోషన్స్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా మే 24న గ్రాండ్ మ్యూజికల్ కాన్సర్ట్‌లో ఆడియో ఆల్బమ్‌ను విడుదల చేయనున్నారు. ఇందులో భాగంగా ఉలగనాయగన్ టీం ముంబైలో ల్యాండ్ అయింది. ఈ సందర్భంగా దిగిన స్టిల్స్‌తోపాటు ప్రమోషనల్ ఈవెంట్స్ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.థగ్ లైఫ్ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.





## పుష్కరాలకు పోటెత్తుతున్న భక్తులు

**కాళేశ్వరం, అక్షిత ప్రతినిధి :**

: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు తెలంగాణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కేవలం కొన్నిరోజులే పుష్కరాలు ఉండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. మహిళలు నదీ తీరాన దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారు. పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యవేక్షించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటులో వారు ప్రయాణించారు.

## పాక్ హైకమిషన్ కార్యాలయంలో మరో అధికారిపై వేటు

### దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ ఆదేశం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గూఢచర్యానికి పాల్పడుతున్నారనే అభియోగంపై ఇటీవల దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ కార్యాలయానికి చెందిన ఓ అధికారిని కేంద్రం బహిష్కరించింది. తాజాగా మరో అధికారపైనా వేటేసింది. మరో అధికారి తీరుపైనా భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ను దేశం నుంచి బహిష్కరించిన కేంద్రం.. 24గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని ఆదేశించింది. సదరు అధికారి తన హోదాకు తగినట్లుగా నడుచుకోనందువల్ల ఈ తరహా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఎనిమిది రోజుల వ్యవధిలో పాక్ హైకమిషన్‌లోని అధికారి బహిష్కరణకు గురికావడం ఇది రెండోసారి. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్(క్షూ।సజీబితినీని ఃూతినిటనీనీస) పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తి, సద్దుమణిగిన నేపథ్యంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే, సదరు అధికారిపై అభియోగాలు ఎలాంటివనేది మాత్రం విదేశీ వ్యవహారాల శాఖ నిర్దిష్టంగా పేర్కొనలేదు.

## బలూచీ పేలుడులో భారత్ హస్తం

### పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన ఇండియా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:బలోచిస్థాన్‌లో పాఠశాల బస్సు లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడిలో పలువురు చిన్నారులు మృతి చెందారు. అయితే ఈ విషయంలో భారత్ ప్రమేయం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. సొంత వైఫల్యాల నుంచి ప్రపంచ దృష్టిని మరల్చే ప్రయత్నంలో భాగంగా ఈ ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. అంతేకాకుండా స్థానిక సమస్యలకూ భారత్‌ను నిందించడం దాయాది దేశానికి అలవాటుగా మారిందని మండిపడింది.'ఖుజ్దార్‌లో చోటుచేసుకున్న దాడిలో భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నాం. అటువంటి ఘటనల్లో మరణించిన వారికి భారత్ సంతాపం తెలిపింది. అయినప్పటికీ.. సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం తోపాటు ఉగ్రవాదానికి అంతర్జాతీయ కేంద్రంగా పేరుగాంచిన వారు, ప్రపంచ దృష్టి మరల్చేందుకు ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారు. వారి అంతర్గతంగా ఉన్న అన్ని సమస్యలకు భారత్‌ను నిందించడం పాక్‌కు పరిపాటిగా మారింది' అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచాన్ని మోసగించేందుకు పాక్ చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలు విఫలం అవుతున్నాయని అన్నారు. బలోచిస్థాన్‌లోని ఖుజ్దార్ ప్రావిన్స్‌లో ఓ పాఠశాల బస్సును లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. 38 మంది తీవ్రంగా గాయపడ్డారు. అక్కడి వేర్పాటువాద గ్రూపులు ఈ దాడికి పాల్పడివుండవచ్చని అనుమానిస్తున్నారు.

## పాలమూరు-రంగారెడ్డిలపై సిబిఐ విచారణ

### నాగం కేసును కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్సకు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు. 'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు. బీహెచ్‌ఈఎల్? కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని, ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారని సుప్రీం కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.



# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోదీ

### పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం

### రాజీవ్ వర్ధంతిలో సిఎం రేవంత్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్దతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

### ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ



**విశాఖపట్టణం/హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్టాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్టాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర కర్నాటక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా సముద్రంపైనున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 22 మే 2025 పేజీలు : 8

బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి




వార్త 8లో

# పంచాయతీ కార్మికులకు బీమా

బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ చేయూత



వార్త 2లో



## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

వార్త 8లో



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

వార్త 8లో

వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఎన్ఐటి) లో ఎంటెక్ చదువుతూ నక్సలిజం వైపు పయనించిన నంబాల కేశవ రావు



వార్త 4లో

# రాజీవ్ జీవితం ఆదర్శం



వార్త 2లో



## ప్రభుత్వఆసుపత్రులకు ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ బ్రాండింగ్..

వార్త 8లో

# పంచాయతీ కార్మికులకు బీమా



## బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ చేయూత

**మిర్యాలగూడ, మే 21 అక్షిత ప్రతినిధి :**

బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ కు ప్రతీ సంవత్సరం హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్యం, తడి చెత్త, పట్టుకొమ్మలు. ముఖ్యంగా గ్రామపంచాయతీలలో తడికి చెత్త సెగ్రిగేషన్ ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయడం దాన్ని రైతులకు ఇతరులకు అమ్మడం వల్ల గ్రామపం చాయతీకి ఆర్థికంగా డబ్బు సమకూరుతు ందన్నారు. కనీసం 2 నెలలకో సారి కంపోస్టు ఎరువును నిరంతరం తయారు చేయాలని కోరుతున్నా. మల్టీపర్పస్ వర్కర్ల అందరికీ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం జీతం ఇవ్వనున్నదన్నారు. ఇక నుండి మీరెవరు కూడా జీతాలు సకాలంలో రావడంలేదని భయపడాల్సిన పనిలేదు ఆధైర్య పడవద్దన్నారు. గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ సిబ్బంది అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ రూ.470లు ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చేయించి ప్రతీ సంవత్సరం రెన్యూవల్ చేయిస్తానని అన్నారు. సహకారాలు అందించండి అందరికీ అండగా ఉంటా




పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, వర్మీ కంపోస్ట్ తయారీపై మండల పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్స్ కు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉత్తమ సేవలందించిన పలువురు మల్టీ పర్పస్ సిబ్బందిని సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్లు అందరుకి బాగా కష్టపడి పనిచేస్తున్నారని,ఇంకా మెరుగైన సేవలు చేయాలని కోరారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. గ్రామాలన్ని అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలే దేశానికి గ్రామాల పారిశుధ్యం నియోజకవర్గ అభివృద్ధి భాగస్వామ్యులు కావాలని కోరారు. అనంతరం తమకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించి భరోసాగా ఉంటానని చెప్పిన ఎమ్మెల్యేకు మల్టీ పర్పస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మిర్యాలగూడ, దేవరకొండ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు రాఘవరావు, శంకర్ నాయక్, ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ,, కృష్ణమూర్తి, మండల పంచాయతీ అధికారులు ఎం.రమేష్, మొహసిన్ అలీ, శ్రీకాంత్ రెడ్డి, ఎస్బిఎం కో ఆర్డినేటర్ మోహిద్, గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాజీవ్ జీవితం ఆదర్శం



**మిర్యాలగూడ, మే 21 అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్రపటానికి, రాజీవ్ చౌక్ లోని ఆయన విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించు కుంటామని ఆయన అన్నారు. ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, సయ్యద్ మహబూబ్ అలీ, డి. స్కై ల్యాబ్ నాయక్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కె. బసవయ్య గౌడ్, పి. వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ. సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.ఆరిఫ్, మాజీ సర్పంచ్ మెద సురేందర్ రెడ్డి మర్రి ఇలియాస్, ఎంపీటీసీలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు దేశీది శేఖర్ రెడ్డి, ఎండీ. జాని క్రికెటర్, ఎండీ.మోయిజ్, రమేష్ నాయక్, ఎండీ.అల్తాఫ్, జి.జానకిరామ్రెడ్డి, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, నారాయణరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు లలిత్, చంద్రకళ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గత ఏడాది డిసెంబర్ నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును చేదించడంలో కీలకమైన పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సంజీవ్ నేలకొండపల్లి కానిస్టేబుల్ యం నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు.



# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అందరం కృషి చేయాలి





మార్కెట్ యార్డ్ స్థలం అక్రమించకుండా పటిష్టమైన చర్యలు ఏర్పాటు.

కొత్త గోదాం,మార్కెట్ యార్డ్ మరమత్తులకి ప్రతిపాదనలు తయారు చేయండి.

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని మార్కెట్ యార్డ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు.మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని పరిశీలించి రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఏ పనికైనా సహకరిస్తానని మంత్రి ఈ సందర్బంగా తెలిపారు. మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా కమిటీ సభ్యులు,అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్,ఆర్డీవో శ్రీనివాసులు,జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది,మార్కెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగ రాజీవ్ గాంధీ వర్ధంతి...

**జనగామ, అక్షత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో స్థానిక కార్యాలయంలో నూతన భారత నిర్మాణానికి మార్గం చూపిన విజనరీ నాయకుడు, ఐటీ విప్లవానికి ఆద్యుడు, దేశానికి అత్యుత్తమ సేవలందించిన... భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు. అర్పించారు. జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతరం కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జనగామ టౌన్ బీసీ సంఘం అధ్యక్షుడు జాయ మల్లేష్ కురుమ, జిల్లా నాయకులు కాముని శ్రీనివాస్, జనగామ మండల మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సలేంద్రి శ్రీనివాస్ యాదవ్, మేకల ఉపేందర్ రెడ్డి, లింగాలు రాజేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్, జనగామ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి యాసారపు కర్ణాకర్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యాసారపు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సికింద్రాబాద్ సైనిక్ పురి రోడ్ ఎ ఎస్ రావు నగర్ లోని శ్రీ బ్యాక్విట్స్ ఫంక్షన్ హాల్ నందు నల్లమోతు వెంకటేశ్వర్ రావు-రాధారాణి కుమార్తె వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు రమ్య-ఆదిత్య ను ఆశీర్వదించారు.

## టీజీ ఆర్జెసి ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నిరుపేద తనీమ్

తనీమ్ కు అన్ని విధాల సహాయం.. ఎంపి రఘువీర్

**మిర్యాలగూడ మే 21 అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కేంద్రంకు నిరుపేద తనీమ్ ఆలియా టిజీఆర్జెసీ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్ర స్దాయిలో 558 స్దానంలో నిలిచింది. పట్టణంలోని రెహ్మత్ నగర్ కు పాన్ షాప్ నిర్వహించే ఎండీ.అష్రఫ్ కూతురు ఆలియా గొల్లగూడ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివింది. పదో తరగతిలో 600 మార్కులకు గాను 535 మార్కులు సాధించింది. పేద కుటుంబంలో పుట్టినా ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనీమ్ ఆలియా రాష్ట్ర స్దాయిలో ర్యాంకు సాధించడం పట్ల కుటుంబీకులు , స్దానికులు సంతోషం వ్యక్తం చేశారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తనీమ్ ఆలియాకు చదవులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తానన్నారు. తనీమ్ ఆలియాను ఫోన్ చేసి అభినందించారు.





# వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఎన్ఐటి) లో ఎంటెక్ చదువుతూ నక్సలిజం వైపు పయనించిన నంబాల కేశవ రావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుదవారం ఉదయం బీజాపూర్ ఛత్తీస్గఢ్,నారాయణపూర్ లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు మరో పేరు బసవరాజు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.బీజాపూర్ ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్ల రివార్డు ఉందని తెలిపారు.నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

## గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు మరో పేరు బసవరాజు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.వరంగల్ ఎన్,ఐ,టీ లో ఎంటెక్ టు నక్సలిజం కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని కాకతీయ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

## అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు. 2026 చివరి వరకు నక్సలిజాన్ని అంతం చేస్తామని కేంద్ర హెూం మంత్రి ప్రకటించారు.



# మృతుని కుటుంబానికి నిత్యావసరాలు అందజేసిన సామాజిక సేవా సంస్థ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశాయిపేట 13వ డివిజన్ కు చెందిన పోలెపాక రామారావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి బుదవారం సహాయం అందించిన సామాజిక సేవా సంస్థ ప్రతిధులు. అత్యంత పేద కుటుంబానికి చెందిన రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు దాతల సహకారంతో 25 కిలోల బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సామాజిక సేవా సంస్థ నిర్వాహకుడు ఎలుకలపెల్లి శ్రీధర్ ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం.. ఆందోళనలో రైతులు

- తడిసిన ధాన్యం ను కూడా కొనుగోలు చేయాలి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

అకాల వర్షానికి రాయపోల్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలలో బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి తడిసిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. తూకం వేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లు కు తరలించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొన్నారు.

## తెలంగాణలో బౌద్ధ సంస్కృతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ లో చాలా ప్రాంతాల్లో బౌద్ధ సంస్కృతి ఉన్నద%శీ%టానికి సాక్షమే నాగులవంచలో ఉపాధిహామీ కూలీల తవ్వకాల్లో బయల్పడిన బౌద్ధ విగ్రహమే ఇందుకు నిదర్శనం. నాగుల వంశ వారసుల ప్రాంతమైన నాగులవంచ లో బౌద్ధుని విగ్రహం లభించిన రామసముద్రం చెరువు సమీప ప్రాంతమున ప్రముఖ బౌద్ధ గురువు సద్దారక్కిత బంతేజి ఖమ్మం జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులైన షేక్ అసఫ్ అలీ పగిడికత్తుల ఈదయ్య పత్తిపాటి వెంకటేశ్వర్లు కట్టెకోల వెంకటేశ్వరరావు విగ్రహం లభించిన ప్రదేశం యొక్క యజమాని అయిన కోలేటి నాగేశ్వరరావు ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ప్రాంతాన్ని మరియు ఈ ప్రాంత చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా ప్రభుత్వాన్ని మరియు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగింది. ఈ ప్రాంతాన్ని తగిన పర్యాటక ప్రాంతంగా రూపొందించడంలో తనవంతు కృషిచేస్తానని స్థల యజమాని నాగేశ్వరరావు తెలియజేసారు.

# రాజీవ్ గాంధీ 34వ వర్థంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా బుధ వారంరోజు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ , ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ జెరిపాటి జైపాల్ లతో యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి చారిటబుల్ ట్రస్టు టీం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కలిసి హాఫీజ్‌పేట్ డివిజన్ హుడా కేఫ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.యువత రాజకీయాల్లోకి రావడానికి మార్గం చూపిన నాయకుడు రాజీవ్ గాంధీ అని వి. జగదీశ్వర్ గౌడ్ మరియు అదేవిధంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ టెక్నాలజీ, విద్య, యువత అభివృద్ధికి నూతన దిశ చూపిన దూరదృష్టి కలిగిన నేత. యువత రాజకీయా ల్లోకి రావడానికి ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయంగా నిలిచింది అని పేర్కొన్నారు. ఆయన దేశ ప్రజలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియో జకవర్గ కోర్డినేటర్,టీపీసీసీ లేబర్ సేల్ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్, డివిజన్ అధ్యక్షులు ,మహిళఅధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్ హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలి

## -ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ఖానాపురం హవేలీ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ బక్రీద్ హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశు వుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే పరిశీలించి అనుమతిస్తారని అన్నారు.ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు.ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు.అదేవిధంగా సభలు సమావేశాలు ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ పార్కింగ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ ఎస్సై మౌలానా పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ వాసులకు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యములో బుధవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. వీరన్నపేట గ్రామానికి చెందిన కుక్కల చిన్న లింగం ఇటీవల అనారోగ్యానికి గురికాగా, ఈ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకపోగా, మంత్రి స్పందించి రెండు లక్షల యాభై వెయ్యిల ఎన్ఓసి ని ఇప్పించినందున, మంత్రికి చేర్యాల మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు తో పాటు బాధితుని కుటుంబం కృతజ్ఞతలు తెలపడం జరిగినది. అలాగే చేర్యాల పట్టణ నానికి చెందిన పోతుగంటి కర్ణకర్ కు 47 వేల 500లు, లైబముస్కాన్ 25000 వేలు, పరణ బేగం కు 35 వేల 500లు ఇప్పిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి సీఎం రిలీఫ్ పండ్ తికున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ కాటం మల్లేశం, ఉట్లపల్లి శ్రీనివాస్, మాజీ కో అప్షన్ మే%శీ%బర్ ఎండీ ఖాజా, ఎలుగల దుర్గయ్య, అంబాల నాగులు, పచ్చిమ%శీ%డ్ల వెంకటయ్య, బీరుకూరి శ్రీనివాస్, గుడాల శ్రీనివాస్, ఎండి నాజర్, కరోళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధవంత బోధనకై శిక్షణ....

## మండల విద్యాధికారి సలీం షరీఫ్....

**కోదాడ అక్షిత ప్రతినిధి**

విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్ధవంతంగా బోధన జరిపేందుకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయు లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు శిక్షణలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనను మరింత సులువుగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాల ని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం తో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ లో శిక్షణ ఉంటుందని తెలిపారు. వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి తదనుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు రామా నాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, స్రవంతి, సీఆర్పీలు పాల్గొన్నారు



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళు లర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ / అక్షిత ప్రతినిధి :

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఏమ్మెల్యే బాలు నాయక్ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆనాడు చేపట్టిన కార్యాచరణ వల్లే నేడు దేశం సాంకేతిత రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించగలిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఆధునిక భారత రూపశిల్పిగా చేసిన సేవలు మరువలేనివని,అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్



రావు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,నాయకులు నారాయణ, సురేందర్ రెడ్డి,యువ నాయకులు సుభాష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా, చేర్యాల పట్టణంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, కొమురవెల్లి దేవాలయ మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, డైరెక్టర్లు అల్లం శ్రీనివాస్, మామిడాల నాగరాజు, కాటం శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, అంబాల రాము గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య,గూడ రాజిరెడ్డి,చింతల మల్లేశం,గద్దలు మహేందర్, తుమ్మలపల్లి సంతోష్, బండి శ్రీనివాస్, గోనే కిషన్,బడే మియా, మల్లిగారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డిరాష్ట్ర పౌరసర శాఖ మంత్రి, సామాన్యుల బాధ కాస్త వినండి.

## మీ ఇలాకాలో ఇసుక దందా ను అరికట్టేందుకు ప్రయత్నం చేయండి

## ట్రాక్టర్ ఇసుక ధర ఐదు వేలా...!!

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల ఇసుక దందాల పట్ల తమ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బిఆర్ఎస్ నియోజవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్. నేరేడుచర్లలో జరుగుతున్న ఇసుక దందాల చూస్తుంటే సామాన్య, మధ్యతరగతి మనుషులకు కళ్ళ బైర్లు కబుతున్నాయని, తక్షణమే తమరు దృష్టి సారించి ఇసుక దందాలు అరికట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గం నాయకుడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ రాష్ట్ర పౌరసర శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన మూసి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను చూసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇల్లు కట్టేందుకు సుమారు లక్ష రూపాయలకు పైగా ఇసుకకే ఖర్చు కావడం చూస్తుంటే



ఇల్లు కట్టుకోవాలన్న ఆలోచన సామాన్య, మధ్య తరగతి ప్రజలు విరమించు కుంటున్నారు అని, ఇది ఇందిరమ్మ పాలన అని,ఇది ప్రజా పాలన అని,రోజూ మంత్రులు ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్తున్నారే కానీ,క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే అవినీతి,అక్రమాలకు అంతే లేకుండా పోతుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఎక్కువైందని,మరోపక్క అధికారులు చేతికి అందినంత దోచుకుంటున్నారని,ఇదెక్కడి ప్రజా పాలన అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం పోతే భవిష్యత్తులో ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని,స్థానిక నాయకత్వానికి అర్థము అయినందున ఆయిన కాడికి దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని,ఇది మీ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హితవుపలికారు. ఈదంతా ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది రోజుల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలతో కలిసి ప్రత్యక్షంగా ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తామని,అంతవరకు రాకుండా చూసుకోవా ల్సిన బాధ్యత మీదే అని ఆయన అన్నారు. అయన తో పాటు బిఆర్ యస్ నాయకులు ఇంజమూరి రాజేష్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ హుస్సేన్ ఉన్నారు.

# అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సేవారత్న రాష్ట్ర అవార్డు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి విశాఖపట్నం కి చెందిన సెయింట్ మదర్ థెరిస్సా ఆర్గనైజేషన్ సేవా రత్న అవార్డును ఇవ్వడం జరిగింది. దివ్యమూర్తి సమాజంలో చేస్తున్న అనేక సేవలకు గాను మోటివేషనల్ స్పీచ్ లకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఆర్గనైజేషన్ వారు తెలియజేశారు. ఈ అవార్డును డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి ముదిగొండ మండల తాసిల్దార్ సునీత ఎలిజబెత్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. తదనంతరం డాక్టర్ దివ్యమూర్తిని ఎమ్మార్వో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 64 అవార్డులు వచ్చాయని 109 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసిల్దారు సిబ్బంది మోహిద్ సుల్తానా హారిక రఫీ సత్యానందం అబ్బాస్ జానీ నాగలక్ష్మి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్టాభిరామ్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం యర్రబంజర గ్రామంలో బుధవారం నాడు గుగులోత్ శ్రీను అన్న కుమార్తె అక్షయ వివాహం హరీష్ తో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పిల్లలు పాపలతో కలసి ఆనందంగా జీవించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకకు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల యువజన శాఖ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ నాయకులు కళ్యాణ్ కిషోర్ మోర్తల పిచ్చిరెడ్డి బాలు రాజా మౌర్య చంద్ర ఇర్ఫాన్ సాయి మాధవ్ నవీన్ ప్రమోద్ రవితేజ తదితరులు పాల్గొన్నారు. వివాహ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ యువతతో పట్టాభిరామ్ ప్రత్యేకంగా ముచ్చటించి, విద్య, ఉద్యోగ అవకాశాలపై చర్చించారు.





# తిరుమలగిరిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-



భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సభను బుధవారం నాడు తిరుమలగిరి మండల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఇందిరా రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశ సేవ కోసం దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ శ్రమిస్తూ భారతదేశం అభివృద్ధి పదంలో పయనించాలని కోరుకుంటున్న తరుణంలోనే వారు తీవ్రవాదుల చేతుల్లో తమ జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఈ దేశం కోసం ఇందిరాగాంధీ తమ అంగ రక్షకులకు చేతుల్లో ప్రాణాలను కోల్పోగా రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ తీవ్రవాదుల చేతుల్లో హత మయ్యారని అన్నారు. ఈ దేశం ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు అందుకు నిదర్శనం ఇందిరా రాజీవ్ గాంధీ లేని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ పాలెపూ చంద్రశేఖర్, తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంకెపల్లి కొండల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపా ఆధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి మీడియా ఇన్ చార్జి కందుకూరు లక్ష్మయ్య, ఆఫీస్, యువ నాయకులు బాకీ సజన్, పేరాల నరేష్, బోండ్ల వంశి, వెంకట్, పత్తె పురం సుధాకర్, గాదరబోయిన లింగయ్య, పనుగంటి గణేష్, మండల నాయకులు మల్లయ్య, ప్రేమ్ కుమార్, రవీందర్ రెడ్డి, వార్డు ఇన్చార్జి డానియల్, పిఎసిఎస్ డైరెక్టర్ కిష్ట నాయక్, రామోజీ నాయక్, మాజీ ఎంపిటిసి దుప్పల్లి అబ్బాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి బంగారు లింగయ్య, భాస్కర్ నాయక్, రవి నాయక్, ఉపేందర్ తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి బండలేమూర్ మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆర్థిక సహాయం





ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

మంచాల్ మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన పాతులోత్ చాందీ జామ్లా దంపతుల ఏకైక కుమార్తె పాతులోత్ సుజాత వివాహానికి మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాత లోతు చాంది జామ్లా దంపతులు మాట్లాడుతూ మా కుమార్తె వివాహం అని తెలుసుకొని, మా కుటుంబ పరిస్థితిని తెలుసుకొని,కుటుంబ పెద్దగా భావించి,తమ వంతుగా ఆర్థిక సహాయం చేసినందుకు వారిని కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు.అలాగే ప్రతి ఆడపడుచు వివాహానికి తోడుగా ఉంటున్నందుకు అలాగే రాబోయే రోజుల్లో కూడా ఇలాగే సాయం చేయాలని, సహాయం చేసే గుణం వారికి ఆ భగవంతుడు పెంపొందించాలని ఆ భగవంతుని కోరుచున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రేఖ్య నాయక్, మాజీ వార్డు నెంబర్ అచ్చాలి, పాతులోత్ మోతి, బిచ్చి,సోనా తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ34 వర్ధంతి

కొమురవెల్లి అక్షిత న్యూస్:

బుధవారంకొమురవెల్లి మండల కేంద్రంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా కొమ్మూరి ప్రతాప్రెడ్డి డిసిసి అధ్యక్షులు జనగామ మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. దీని తదనంతరం వారిని గుర్తు చేసుకుంటూ రాజీవ్ గాంధీ భారత దేశ ఆరవ ప్రధానిగా ఆనాడు యువ నాయకుడిగా దేశానికి కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనలో ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశం అన్ని రంగాలలో ముందు ఉంచే క్రమంలో టెక్నాలజీ గాని కంప్యూటర్స్ మొబైల్స్ నెట్వర్కింగ్ లాంటి అనేకమైనటువంటి సాంకేతికతలను భారతదేశానికి పరిచయం చేసిన అర్జుడిగా భారతరత్న రాజీవ్ గాంధీ భారతదేశ చరిత్ర పుటలో నిలిచిపోతారని వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా ఇప్పుడు సమావేశంలో ముందు ఉండాలని అలాగే రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల కార్యదర్శి సార్ల లింగం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల వంశీ,గీస లింగం, ఏర్పుల కనకరాజు, ఎనిశెట్టి కిరణ్ కొయ్యడ ప్రశాంత్, లింగంపల్లి మహేష్, బాల్ నర్సయ్య, తిరుపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గిరమోని శ్రీను నీ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వద్య రమేష్

డిండి / అక్షిత ప్రతినిధి :

డిండి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గిరమోని శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొంది ఇటీవలే ఆయన నివాసానికి చేరుకోవడంతో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పీర్ మొహమ్మద్, బిఆర్ఎస్ పార్టీ యువజన పట్టణ అధ్యకులు రషీద్, సురేష్, భాసిత్, రామస్వామి, రామయ్య, జంగిర్ బాబా, జంగిర్, కరుణాకర్, గోపాల్,తదితరులు ఉన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

ఐటీ రంగా అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.బుధవారం సూర్యాపేటజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీచిత్రపటానికిపూ లమాలలేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు.దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, గండూరి రమేష్, సిరివెళ్ల శబరి, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్, గడ్డం వెంకన్న, పంతంగి దశరథ, మద్దేబోయిన శ్రీనివాస్, శనగాని రాంబాబు గౌడ్, అన్నమయ్య రాము, కోడి శివ, గాజుల రాంబాయమ్మ, కొత్తపల్లి వెంకన్న, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## - కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా తుర్కయంజాల్ కూడలిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, గుండా శ్రీశైలం, గుడ్ల అర్జున్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఆసుపత్రులకు ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ బ్రాండింగ్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలుగా మార్చడంలో తీవ్ర నిబద్ధత కలిగి ఉన్నారు, అధునాతన రోగి సంరక్షణ మరియు అసాధారణ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ దృష్టిని సాధించడానికి అధికారులు ముందస్తుగా ఆసుపత్రులను సందర్శిస్తున్నారు.ఈ చొరవలో డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ తెలంగాణ కమిషనర్ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు.తెలంగాణ రాష్ట్రం నుండి 40 ఆసుపత్రులను ఎంపిక చేశారు, వాటిలో 3 ఆసుపత్రులు రంగారెడ్డి జిల్లా నుండి ఉన్నాయి. 1.కొండాపూర్ జిల్లా ఆసుపత్రి, 2,వనస్థలిపురం,3,షాద్‌నగర్. రోగి సంరక్షణ మరియు ఆసుపత్రి సేవలను మెరుగుపరచడానికి మెరుగైన చర్యలను సూచించారు, ఇది సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం మరియు మెరుగైన మరియు అధునాతన రోగి సంరక్షణ కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం ద్వారా ఈ ఆసుపత్రులకు సానుకూల బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించడంలో దోహదపడుతుంది అని ఆయన తెలిపారు.

# బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి

**మిర్యాలగూడ, మే 21 అక్షిత ప్రతినిధి :**

బీసీలకు చట్టసభలో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా బీసీలున్న చట్టసభలలో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుంది అగ్రవర్ణాల ఆధిపత్యం లో బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోతున్నారు. తప్ప చట్టసభల దిశగా బీసీలను రానివ్వకుండా గ్రామస్థాయిలోని బీసీలను అణచి వేస్తున్నారు. కేవలం గ్రామాలలో చిన్నచిన్న పదవులు ఆశ చూపి బీసీలను గ్రా మ, మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ రాష్ట్ర రాజకీయా లను పూర్తిగా అగ్రవర్ణాలే ఆధిపత్యం చలాయిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా అనుకున్న స్థాయిలో బీసీలు చట్ట సభలలోకి అడుగుపెట్టలేకపోతున్నారు. బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో బీసీలకు అవకాశం కల్పిస్తే బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందనీ బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకొవాలన్నారు. సమావేశంలో టి.అర్జున్, జయరాజ్, రాపోలు పరమేష్ ,మురళీ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల వివాహాలకి... పుస్తె మట్టెలు అందజేత...

## వాస్విక్ ఫౌండేషన్ వారి వితరణ...

**జనగామ, అక్షత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన... తుడుము సంతోష, క్రీ.శే ఐలయ్య గార్ల కుమార్తె సుకన్య వివాహానికి... బచన్నపేట మండలం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాధలక్ష్మి క్రీ.శే కనకయ్య కూతురు ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను, 5000/- రూపాయల నగదు...మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా



అందివ్వడం జరిగింది. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా... బచ్చన్నపేట మండలంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగింది... అనంతరం వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ... ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్ రెడ్డి, గొట్టె చంద్రమౌళి,కక్కెర్ల ఉపేందర్, సూర్య భాయ్,పిల్లి ఆంజనేయులు, బాలరాజు గౌడ్, సాగర్,గాలి తిరుపతి,సందీప్,నర్సింగ రావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్సూర్ ఆశయ సాధనకు కృషి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, మే 21 అక్షిత ప్రతినిధి :**

సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు షేక్ మల్సూర్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో షేక్ మన్సూర్ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ఎర్రజెండా పట్టుకుని పేద ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేశారని కొనియాడారు. గ్రామంలో నిత్యం పేదల పక్షాన నిలిచారని చెప్పారు. సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా చేసుకుని నేటి యువతరం పేదల పక్షాన ఉద్యమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి అయూబ్, మాజీ సర్పంచ్లు నాగుల్ హుస్సేన్, శ్రీనివాస్, నాయకులు మన్మధ రెడ్డి, బొంగరాల హరికుమార్, పోట్ల వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీనివాస్ రావు, సుంకరి రమణ, మాతంగి రవి, గౌస్, ఈరుగు నాగయ్య, అంతయ్య, ఇస్మాయిల్ దుండిగల అంజయ్య పాల్గొన్నారు.

